జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020


# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :140 పేజీలు 8 వెల : 5 శనివారం 21 మార్చి 2026





20లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం

ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీ

మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్లు

ఉగాది ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు వెల్లడి

2లో..

# జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం



ఎల్పీజీ సరఫరాలో విద్యా సంస్థలు, ఆలయాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎల్పీజీ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పెట్రోల్, డీజిల్, ఎరువులకు లోటు రాకుండా కేంద్రంతో మాట్లాడాలన్నారు.

మరోవైపు అకాల వర్షాలతో పంట నష్టంపై కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష

**నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**

**అకాల వర్షంతో పంటనష్టపోయిన వారికి హామీ**

**కలెక్టలర్లతో సమీక్షించిన సిఎం చంద్రబాబు**

అమరావతి: అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్నలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రైతన్నలు అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని భరోసా కల్పించారు. అకాల వర్షాలతో పంట నష్టంపై సీఎం తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపై వరుసగా రెండో రోజూ సీఎం సమీక్షించారు. భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో దెబ్బతిన్న పంటల వివరాలను తెలుసుకున్నారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. వీటి విలువ రూ.40 కోట్లుగా అధికారులు తేల్చారు. 9 జిల్లాల్లో 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినట్లు అధికారులు వెల్లడించారు. ఉద్యాన పంటల నష్టం విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేశారు. సీఎం చంద్రబాబుకు సబ్కా ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఉగాది కానుకగా తాము సైతం ఊహించని విధంగా సూక్ష్మ, చిన్న మధ్యతరగతి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా ఎదురు చూస్తున్న 2021 వివిధ మున్సిపాలిటీలలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు

బిల్లులు విడుదల చేయడంపై సబ్కా మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని అన్నారు. అలాగే రోడ్ల పనులు చేసిన వారికి, డీఎంఎఫ్, ఎస్డీఎంఎఫ్, వివిధ రాష్టాల్లో్ర పనులు చేసిన వారికి బిల్లులు విడుదల చేశారని తెలిపారు. ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక సవాళ్లలో సైతం ఉగాది పండుగ సందర్భంగా నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి, మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా బిల్లులు రాని కాంట్రాక్టర్లకు సైతం ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి

అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మడానికి వీల్లేదు

ఏపి హైకోర్టు కీలక ఆదేశాలు



2లో..

దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు ప్రొపేన్, బ్యూటేన్ నిల్వలను గరిష్టంగా ఎల్పీజీ ఉత్పత్తి కోసం ఉపయోగించడంతో పాటు ఉత్పత్తి చేసిన ఎల్పీజీని ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్లకు అందుబాటులో ఉంచి.. దానిని కేవలం దేశీయ వినియోగదారులకు మాత్రమే సరఫరా చేయాలంటూ ఈ నెల 5న జారీ చేసిన స్వీయ ఉత్తర్వుల కఠిన అమలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## సెట్టింగ్ పూజలు జగన్‌కు అలవాటు

డిక్లరేషన్ ఇవ్వని నైజం జగన్‌ది

మండిపడ్డ మంత్రి పార్థసారథి



2లో..

'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు. పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు.



2లో..

## మరోమారు పెరిగిన బంగారం ధరలు

పదిగ్రాముల బంగారంపై 650 పెరుగుదల

లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు

## అకాల వర్షంతో అన్నదాతల కుదేలు



2లో..

దెబ్బతిన్న పలు రకాల పంటలు

భారీగా నష్టపోయామని ఆందోళన

రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్నాయుడు

## అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష



హైదరాబాద్:అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్నిఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి

కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం.

విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు.



2లో..

## కుటుంబ ఆసతుల పంపకం జరగలేదు

వైఎస్ ఉన్నంతవరకు ఆస్తులన్నీ ఉమ్మడివే

జగన్ ఇప్పటికైనా చెల్లికి, ?

పిల్లలకు న్యాయం చేయాలి

వైఎస్ విజయమ్మ సంచలన ప్రకటన

అందుకే వైసీపీ అధినేత, తన కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ఎంఓయూ రాశారని ప్రస్తావించారు. నిజానికి తనకు తక్కువే రాశారని, సరస్వతి సిమెంట్‌తో సహా ఎంఓయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదేనని చెప్పుకొచ్చారు. జగన్ ఇచ్చానని చెబుతున్న నగదు షర్మిల వాటాకు ఇచ్చిన డెవిడెండ్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశారని చెప్పుకొచ్చారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

## జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం


అమరావతి:ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు.ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు.జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. 'శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను' అని అందులో పేర్కొన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పంచాగశ్రవణం చేశారు. సంగీత, సాహిత్య, కళారంగాల్లో విశేషకృషి చేసిన 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాలు సీఎం అందించారు. వ్యవసాయ, ఉద్యాన, తితిదే పంచాంగాలు, సాంస్కృతికశాఖ, శిల్పారామం వార్షిక కార్యక్రమాల క్యాలెండర్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10శాతం మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20శాతం మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం. వేసవికి ముందే రాష్ట్రంలోని జలాశయాల్లో 65శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయి. 2024కు ముందు ఐదేళ్లూ ఎవరూ సంతోషంగా పండగలు చేసుకునే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయి. ఇప్పటికీ కుట్రలు చేస్తున్న అలాంటి దుష్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## కుటుంబ ఆసతుల పంపకం జరగలేదు

విజయవాడ:కుటుంబ ఆస్తులపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి సతీమణి విజయలక్ష్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో వైఎస్ఆర్ మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. అన్ని ఆస్తులను నలుగురు మనుమళ్లకు సమానంగా పంచాలనేదే వైఎస్ఆర్ ఉద్దేశమని, ఇది ఆయన ఆదేశం కూడా అని స్పష్టం చేశారు. తమ దగ్గరి వాళ్లందరికీ తెలిసిన వాస్తవమిదని విజయలక్ష్మి అన్నారు. ఎంఓయూలో వైఎస్.షర్మిలకు రాసిన ప్రతీ ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవేనని తెలిపారు. అందుకే వైసీపీ అధినేత, తన కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ఎంఓయూ రాశారని ప్రస్తావించారు. నిజానికి తనకు తక్కువే రాశారని, సరస్వతి సిమెంట్‌తో సహా ఎంఓయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదేనని చెప్పుకొచ్చారు. జగన్ ఇచ్చానని చెబుతున్న నగదు షర్మిల వాటాకు ఇచ్చిన డెవిడెండ్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశారని చెప్పుకొచ్చారు. ఎప్పటికైనా తనకు న్యాయం చేస్తారని జగన్ తల్లిగా ఆశిస్తున్నానని అన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని విజయలక్ష్మి క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు చదువుతున్న షర్మిల ఆస్తుల లాంటివి వైఎస్సార్ జగన్‌కు కూడా ఇచ్చారని తెలిపారు. అది ఆస్తి పంపకం కాదని అన్నారు. నిజమేమిటో దేవుడికి, తన కొడుక్కి మాత్రమే తెలుసని చెప్పుకొచ్చారు. తమ ఆస్తులపై గోబెల్స్ ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు ఎంత కాదన్నా దేవుడే న్యాయం చేస్తారని తెలిపారు. తమ ఆస్తులపై అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్ఆర్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నానని అన్నారు. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నానని వైఎస్ విజయలక్ష్మి చెప్పారు.

## ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి

అమరావతి: పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చమురు శుద్ధి సంస్థలు ఎల్పీజీని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ కొరత ఉన్న సమయంలో చమురు శుద్ధి సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలకు పాల్పడితే..




అది సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు కష్టాలను కలిగిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా చేసేందుకు వీలుగా గ్యాస్ను పంపిణీదారులకు మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించింది.

ంబెనీ ఖీ఼జీట: ఽనీటజా ంబబిసగ్గీ÷నీణా: శుక్రవారం దిన ఫలాలు.. ఈ రాశుల వారికి ధనయోగం పక్కా!దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు ప్రొపేన్, బ్యూటేన్ నిల్వలను గరిష్టంగా ఎల్పీజీ ఉత్పత్తి కోసం ఉపయోగించడంతో పాటు ఉత్పత్తి చేసిన ఎల్పీజీని ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్లకు అందుబాటులో ఉంచి.. దానిని కేవలం దేశీయ వినియోగదారులకు మాత్రమే సరఫరా చేయాలంటూ ఈ నెల 5న జారీ చేసిన స్వీయ ఉత్తర్వుల కఠిన అమలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ, కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్లను ఆదేశించింది. ఇందులో భాగంగా వారికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

# అకాల వర్షంతో అన్నదాతల కుదేలు



అమరావతి:అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే 3-4 రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతుల్ని అప్రమత్తం చేయాలని అచ్చెన్నాడు చెప్పారు. దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని అన్నారు. అధికారులు నష్టం వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని సూచించారు. ఇకపోతే వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి. గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతపల్లి, జి.మాడుగులలో వడగళు పడ్డాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో గురువారం కురిసిన మోస్తరు వర్షాలకు మొక్కజొన్న, మినుము, పెసర పంటలు మళ్లీ తడిచాయి. తడిచిన కారణంగా కాయలు రాలిపోతాయని, మినుము రంగుమారిపోతుందని, గింజలు రంగు మారిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. లంక భూముల్లో కోత అనంతరం ఆరబెటట్టిన మిర్చిపంట, ఉడకబెట్టి ఆరబోసిన పసుపు తడిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో బుధ, గురువారాల్లో రాత్రిపూట కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు దెబ్బతినగా, మామిడి పూత, పిందెలు నేలరాలాయి. రాపూరు మండలం గోనుపల్లిలో వడగండ్ల వానకు దాదాపు 100 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. రాంకూరు, గరిమెనపెంట గ్రామాల్లోని 100 ఎకరాల్లో మామిడి తోటల్లోని పూత, పిందె నేలరాలింది. నిమ్మ తోటల్లో పండ్లు రాలిపోయాయి. అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి, లింగంగుంట, మంగుపలి,?ల కామిరెడ్డిపాడు, అనంతసాగరం గ్రామాల్లో వరి దెబ్బతినగా, గుడిగుంట, గౌరవరం, గుడిగుంట గ్రామాల్లో మిరప, బొప్పాయి, పత్తి మెట్ట పైర్లు దెబ్బతిన్నాయి. కొండాపురం, జలదంకి మండలాల్లో వరి కోతలు పూర్తి చేసిన రైతులు గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం రాశులను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతపురం జిల్లాలో రైతులకు రూ.1.29 కోట్ల పంటనష్టం వాటిల్లినట్టు అంచనావేశారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రోనిపల్లిలో వడగండ్ల వానకు కర్బూజ పంట ధ్వంసమైంది. తిరుపతి జిల్లాలో 1070 ఎకరాల్లో అరటి, వరి, తమలపాకు పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు సుమారు రూ.10.25 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలో గురువారం జల్లులు కురవడంతో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని కాపాడుకోడానికి రైతులు శ్రమించాల్సి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం వడగళ్లు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పూత, పిందె దశలో ఉన్న మామిడి పంటకు నష్టం వాటిల్లింది. కాపు దశలో ఉన్న జీడిమామిడి సైతందెబ్బతిందని రైతులు చెబుతున్నారు. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో వర్షాలు పడతాయని, గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 వరకు కోస్తా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం కోస్తాలో శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకు అక్కడక్కడ పిడుగులతో పాటు

మోస్తరు వర్షాలు, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది.

## తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులకు కసరత్తులు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టప్రకారమే ముందుకు వెళ్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో దర్యాప్తు 20 నెలలు ఆలస్యమైందన్నారు. ఇందులో అరెస్టులు తప్పవని కూడా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా.. భాజపా నేతలు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్, భాజపా కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు. ఇకపోతే పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ప్లస్ 2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయస్థానంలో ఊరట లభించలేదన్నారు. చక్రధర్ గౌడ్.. హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు. అందుకే ఆయన అసెంబ్లీకి రావడంలేదన్నారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు. ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు చెబితే చేయాలని లేదన్నారు. అందుకే వారు అక్కడ ఉన్నారు..మేము ఇక్కడ ఉన్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ.3.3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల్నే తమ ప్రభుత్వం తీర్చిందని చెప్పుకొచ్చారు. మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం. రూ.3.30

లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకు చెల్లించాం. మేం తెచ్చిన అప్పుల్లో కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే వాడుకున్నాం. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉంది. జీఎస్టీ వసూళ్లు గడిచిన 2 నెలల్లో రూ.4 వేల కోట్లు దాటాయి' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన - ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసర మైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం.

## బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

హైదరాబాద్: తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి ఃరిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వ్లలెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు. కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో స్కాం జరిగిందని మంత్రి బిడ్డ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటున్నారని దెప్పిపొడిచారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వానివి కట్టుకథలని విమర్శించారు. అక్రమ సంపాదన దాచుకోవటానికే ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పటం వలనే తలసరి ఆదాయం తగ్గిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి మాముళ్లు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదాద్రిని మూసేస్తామంటే.. భట్టి ఏమో యాదాద్రి తెలంగాణకు గర్వకారణమని అంటున్నారని అన్నారు. సింగరేణి గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే హక్కు లేదన్నారు. సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సెట్టింగ్ పూజలు జగన్‌కు అలవాటు

అమరావతి: జగన్ ఆలయాలకు వెళ్లకుండా ఇంట్లోనే సెట్టింగ్‌లు వేసి పూజలు చేస్తున్నట్లు నటించడం అలవాటుగా మారిందని మంత్రి పార్థసారథి విమర్శించారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు సంప్రదాయాలను గౌరవించి డిక్లరేషన్ ఇచ్చారని.. కానీ జగన్ ఎప్పుడూ ఆ పని చేయలేదన్నారు.ఈ మమేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు. పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు, యువత ఉపాధి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్ నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత 20 నెలల్లో 6,28,347 ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశంలోనే ఏపీ రికార్డు సృష్టించిందని మంత్రి అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. 2026 ఫిబ్రవరి 28 నుంచి దివ్యాంగులకు సిటీ బస్సులు, పల్లె వెలుగు బస్సుల్లో ఉచితం ప్రయాణం.. ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీ అమలు చేస్తున్నామని తెలిపారు.

దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా మౌజన్లకు రూ.45 కోట్లు తక్షణమే అకౌంట్లలో విడుదల చేశామని మంత్రి వెల్లడించారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇప్పటివరకు మూడు విడతలుగా 26,149 మందికి రూ.1,943 కోట్లు చెల్లించామని వివరించారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ... అల్లా దయతో అందరి జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి పార్థసారథి ఆకాంక్షించారు.

## మరోమారు పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ: మధ్య ప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన బంగారం ధర శుక్రవారం స్వల్పంగా కోలుకుంది. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.650ల మేర పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.600ల మేర పెరిగింది. వెండి ధర మాత్రం తిరోగమనంలో కొనసాగుతూ మరో రూ.5 వేల మేర తగ్గింది (ఉనీటె, ఃాతిలెః స ఖసతిఇ఼బ నీని ఓజీసఇఠ 20). గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,930కు పెరిగింది. నిన్నటితో పోలిస్తే ధర రూ.650ల మేర ఎగబాకింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.600ల మేర పెరిగి రూ.1,38,350కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం దాదాపుగా నిన్నటి స్థాయిలోనే కొనసాగుతోంది. కిలో వెండి ప్రస్తుతం రూ.2,64,900గా ఉంది. ఇతర ప్రధాన నగరాల వారీగా చూస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,630గా ఉంది. ఢిల్లీలో రూ.1,51,080గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,50,930గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ బంగారం ధర రూ.1,38,990గా ఢిల్లీలో రూ.1,38,500 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,38,350గా ఉంది. దేశంలోని పలు నగరాల్లో వెండి ధరలు తగ్గాయి. కిలో వెండి చెన్నైలో రూ.2,64,900గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో కిలో వెండి రూ.2,55,000 వద్ద కొనసాగుతోంది. ఇకపోతే మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం అద్భుతమైన రికవరీని సాధించాయి. ఆరంభంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లు, నిఫ్టీ 23,300 పాయింట్ల మార్కును దాటి దూసుకుపోయాయి. గత కొన్ని రోజులుగా పడుతున్న మార్కెట్లలో షేర్లు తక్కువ ధరకే లభిస్తుండటంతో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఆఎఐబ), రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు చేపట్టారు. మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు బలాన్ని ఇచ్చింది. ఇది భారత మార్కెట్లలో కూడా ఉత్సాహాన్ని నింపింది. ఈ రోజు ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్ రంగాలు అగ్రగామిగా నిలిచాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి బ్లూ-చిప్ షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపిస్తున్నాయి.

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

హైదరాబాద్: అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు.

ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బ్జడెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని.. ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ చేసిన అప్పుల భాగోతంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ఉగాది పర్వదినాన ఆత్మీయ విందు ఇచ్చిన ఉల్లి సుబ్బరాయుడు.

ఉదయం న్యూస్ శిరివెళ్ల



శిరివెళ్ల :- మండల మాజీ కన్వీనర్ ప్రముఖులు ఉల్లి సుబ్బరాయుడు గారు ఉగాది పర్వదినాన బంధుమిత్రులకు ఆత్మీయులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయ విందుని ఏర్పాటు చేశారు. గ్రామంలోని పొలిమేర దేవతలైన మారెమ్మ తల్లికి పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉల్లి సుబ్బరాయుడు కుటుంబ సమేతంగా మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తన గృహంలో ఏర్పాటు చేసిన విందుకు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు జర్నలిస్టులు, పెద్ద సంఖ్యలో హాజరై విందులో పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించారు. మండల వ్యాప్తంగా అందరికీ సుపరిచితంగా స్నేహపూర్వకంగా సోదర భావంగా మెలిగే ఉల్లి సుబ్బరాయుడు ఆత్మీయ విందుకు పార్టీలకతీతంగా ప్రముఖులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కావడం గమనార్హం.

## పది ఇంగ్లీష్ పరీక్ష వాయిదా.

హోళగుంద,ఉదయం న్యూస్:

రంజాన్ పండుగ సందర్భంగా నేడు జరగాల్సిన పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్షలు వాయిదా వేసినట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.మరియు ఇంటర్ మొదటి సంవత్సరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 1లాంగ్వేజ్ పరీక్షలు లెక్క ప్రకారం 21 న నిర్వహించాలి.అయితే రంజాన్ పండుగ నేపథ్యంలో ఈ పరీక్షలను 25వ నిర్వహించనున్నారు.అదేవిధంగా పదవ తరగతి ఇంగ్లీషు పరీక్షను ఏప్రిల్ 2న నిర్వహించనున్నారు.అంతేకాకుండా మిగిలిన పరీక్షలు అన్నీ యధాతథంగా జరగనున్నాయి.పరీక్షలు రాసే విద్యార్థులు ఈ మార్పుల్ని గమనించి దానికి అనుగుణంగా మార్పులు చేసుకోవాలని మండల విద్యాధికారి కబీర్ సాబ్ తెలియజేశారు.

## గోడపత్రికలు ఆవిష్కరించిన సిపిఐ నాయకులు

**వినుకొండ, ఉదయం న్యూస్, మార్చ్ 20 :**



వినుకొండ నియోజకవర్గంలో నివసిస్తున్నటువంటి పేద ప్రజలకు పట్నంలో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలో భాగంగా 50 సంవత్సరాల నుండి అర్హత ఉన్నటువంటి ప్రతి పేదవాడికి 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఈనెల 24వ తారీఖు మంగళవారం వినుకొండ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ పార్టీ వినుకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో వాల్ పోస్టు ఆవిష్కరణ జరిగింది. నియోజకవర్గంలో మైక్ ప్రచారం నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ నియోజకవర్గ సమితి నాయకులు తెలిపారు.

## అభిశంసనతో సాధించేదేమిటి ?

సర్ ప్రక్రియలతో అనేక రాష్ట్రాల్లో లక్షల ఓట్లు తొలగించారు. అయితే తొలగించిన ఓట్లకు సంబంధించి ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు అందలేదు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పార్టీలు తిరిగి అధికారం పొందుతాయా అన్న సందేహంలో ఉన్నాయి. ప్రధానంగా బెంగాల్లో మమతా బెనర్జీకి అధికార భయం పట్టుకుంది. సర్‌తో బెంగాల్లో 60 లక్షలకు పైగా ఓట్లు తొలగించారని తెలుస్తోంది. సర్ ప్రక్రియ ముగిసిన తరవాత వివిధ రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్ఐఆర్ పక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే ఏ రాష్ట్రంలోనూ ప ఎద్దగా వ్యతిరేకత రాలేదు. వ్యతిరేకత కేవలం మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారి నుంచి వచ్చాయి. తాము ఓట్లు కోల్పోయామని పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గమనించాలి. అయితే ఓటు నమోదులో ఇప్పటికీ శాస్త్రీయ పద్ధతిని అవలంబించడం లేదు. పక్కాగా ఓటరు కార్డు దక్కడం లేదు. ఓటు నమోదు మొదలు, ఓటు తొలగింపు వరకు అంతా గందరగోళంగా సాగుతోంది. ఈ క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్నికల కమిషన్ ఓ రాజ్యాంగ ప్రతిపత్తి గలిగిన సంస్థ. దాని పని అది చేసుకుంటూ పోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా, ఎన్నికల కమిషన్ పనిచేస్తూనే ఉంది. కానీ విపక్ష కాంగ్రెస్, తదితర పార్టీలకు ఇది మింగుడు పడడం లేదు. అందుకు జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసులు ఇచ్చారు. ఇది కేవలం రాజ్యాంగ సంస్థ నిజాయితీని నిలదీయడం తప్ప మరోటి కాదు. ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ తదితర పక్షాలు తలబొప్పి కట్టించుకున్నాయి. ఇకపోతే రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన సర్ పేరుతో తొలగించండతో తట్టుకోలేక పోతున్న ఓట్లను ప్రతిపక్షాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను నిలదీసే లక్ష్యంతో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్, అసోం లాంటి రాష్ట్రాల్లో పక్కనే ఉన్న బంగ్లా జాతీయు ఓట్లను తొలగించే ప్రక్రియ జరగింది. అక్రమంగా ఇక్కడ తిష్టవేసి ఓటర్లుగా మారారు. వారే రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించే దశకు చేరుకున్నారు. మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూశామని సిఇసి జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి. నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం ద్వారా మమతకు వత్తాసుగా ఉన్న వారిని తొలగించింది. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ అధికారం నిలబెట్టుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్న ప్రయత్నాలకు నిజంగానే సర్ విఘాతం కలిగించి ఉంటుంది.

ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం ద్వారా మరోమారు అధికారంలో కొనసాగాలని మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారు ఎత్తులు వేస్తున్నారు. అందుకే మమతా బెనర్జీ ఏకంగా 50శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించింది. తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టు కునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ చెప్పుకుంటోంది. ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా మరోమారు విజయం సాధిస్తామని చెబుతోంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. అయితే జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసిండం అంత సులువు కాదు. అధికార ఎన్‌డిఎ పూర్తి మద్దతుతో ఉండండతో ఈ ప్రయత్నం ఎరవేరక పోవచ్చు. అలాగే సర్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా బీహార్‌లో కాంగ్రెస్ తలబొప్పి కట్టించుకుంది. మమతా బెనర్జీ కూడా సుప్రీంతో చివాట్లు తింది.



## అంతర్జాతీయ సినిమాకు గమ్యస్థానంగా హైదరాబాద్

తెలంగాణ గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవంలో.. చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, బాలీవుడ్ నటి మాధురీదీక్షిత్. పైడి జయరాజ్ పురస్కారం అందుకున్న కమల్‌హాసన్. జయసుధకు అక్కినేని నాగేశ్వరరావు ఫిల్మ్ అవార్డు అందిస్తున్న నాగార్జున

హైదరాబాద్: "ప్రపంచ సినీ పరిశ్రమను తెలంగాణకు రప్పించాలని మేము కృషిచేస్తున్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తెలంగాణలో అందుబాటులో ఉంది. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌లో జీసీసీ పెట్టిందంటే.. హాలీవుడ్ ఇక్కడికి వచ్చినట్టే. హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ సినిమాల నిర్మాణాన్ని మా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సినిమాలకు సంబంధించిన అనుమతుల కోసం వేర్వేరు చోట్లకు తిరగాల్సిన పనిలేకుండా.. సింగిల్ విండో విధానాన్ని తీసుకొస్తాం. కథతో వస్తే.. సమస్తం పూర్తి చేసుకొని బయటకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉంది. ఆన్‌లైన్‌లోనే పర్మిషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. అంతర్జాతీయ సినిమాలకు గమ్యస్థానంగా హైదరాబాద్‌ను మార్చడమే నా లక్ష్యం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ హైటెక్స్‌లో గురువారం నిర్వహించిన తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హిందీ నటుడు అనిల్‌కపూర్ గద్దర్ అవార్డులపై వీడియో సందేశం ఇచ్చారు. అవార్డుల ప్రదానం అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

"సినిమాను పరిశ్రమగా పరిగణించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అంటే ఐటీ, ఫార్మా, హైదరాబాద్ బిర్యానీ మాత్రమే కాదు.. దేశ స్థాయిలో సినీ పరిశ్రమకు ఒక కేంద్రంగా రాణించాలని మా ప్రజా ప్రభుత్వం భావిస్తోంది.

- ఇదే మా ప్రభుత్వ లక్ష్యం
- అనుమతులకు సింగిల్ విండో విధానాన్ని తీసుకొస్తాం
- ఇక్కడ పెట్టుబడులు పెట్టండి.. సురక్షితంగా ఉంటాయి
- గద్దర్ ఫిల్మ్ అవార్డుల వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## ప్రభుత్వ వైఫల్యంతో ప్రతిపక్షానికి పెరగనున్న బలం

తెలంగాణ భవన్‌లో పంచాంగ పఠనంలో పండితులు హాజరైన కేటీఆర్, నేతలు తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న కేటీఆర్, మధుసూదనాచారి, పొన్నాల, సుధీర్‌బాబు, వద్దిరాజు రవిచంద్ర తదితరులు

హైదరాబాద్: ప్రభుత్వంలోని లోటుపాట్లు, పాలనా వైఫల్యాలు కొనసాగితే.. ప్రజల్లో అసంతృప్తి పెరిగి, ప్రతిపక్షానికి గణనీయంగా బలం చేకూరే అవకాశం ఉందని పండితులు అభిప్రాయపడ్డారు. విద్యావిధానంలో జరుగుతున్న మార్పులు విద్యార్థులకు నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని, యువత పక్కదారి పట్టే అవకాశం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోతే నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఉగాది సందర్భంగా గురువారం పంచాంగ పఠనం జరిగింది. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ప్రముఖ పండితులు మృత్యుంజయశర్మ, ఫణీంద్రశర్మ పంచాంగ పఠనం చేశారు. "అంతర్జాతీయంగా విదేశీ శక్తుల కుట్రలను మన దేశ సైనికులు సమర్థంగా ఎదుర్కొంటారు. అయితే ఇరుగుపొరుగు దేశాలతో కొన్ని ఉద్రిక్తతలు లేదా ఘర్షణలు చోటుచేసుకునే అవకాశముంది. వ్యవసాయ రంగంలో పురోభివృద్ధి ఉంటుంది. రైతుల ఆత్మహత్యలు తగ్గే సూచనలు ఉన్నాయి. బంగారం, వెండి, ఆహారధాన్యాల ధరలు పెరిగే అవకాశం ఉంది" అని పండితులు పేర్కొన్నారు.

## ఇది రైతు నామ సంవత్సరం

శ్రీపరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో విజయారెడ్డి, అలేఖ్య పుంజాల, వెన్నెల గద్దర్, వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, మహేశ్‌కుమార్ గౌడ్, కొండా సురేఖ, మల్‌రెడ్డి రంగారెడ్డి, హనుమంతరావు, ఏనుగు నరసింహారెడ్డి, సంతోష్‌కుమార్ శాస్త్రి తదితరులు

హైదరాబాద్:రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో తమ ప్రజాప్రభుత్వం ముందుకెళ్తోందని, ఇది రైతు నామ సంవత్సరమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. "రైతులు బాగున్నప్పుడే రాష్ట్రం సుఖశాంతులతో ఉంటుంది. తెలంగాణలో 70% వ్యవసాయ ఆధారిత కుటుంబాలే. అందుకే రూ.2 లక్షల రుణమాఫీతో రైతులను రుణ విముక్తుల్ని చేశాం. తెలంగాణలో రైతు రుణభారం అతి తక్కువగా ఉన్నట్లు కేంద్రం ఇటీవల ప్రకటించడం రాష్ట్రానికి గర్వకారణం.



# మా ఆలోచన వేరే ఉంది కొంత సమయం వెయిట్ చేయండి

**కాబోయే మేనేజర్ పి పి ఎన్ ప్రసాద్ అతి ముఖ్యమైన వివరణ :**



**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**

శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వామి వారు, నేను మరియు వారి సోదరుడు దత్తాత్రేయ గారు మేం ముగ్గురం గత ఐదేళ్లుగా ఎంతోమంది ఎన్ని రకాలుగా మా మధ్యన విబేధాలు సృష్టించాలి అనుకున్నా మేం ఏదో ఒక సమయంలో కలిసి కూర్చుని వివాదం లేకుండా సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేశాం. నేను, దత్తాత్రేయ గారు మా ఇద్దరిదీ ఒకే లక్ష్యం - శ్రీ వెంకటాద్రి స్వామివారిని మఠాధిపతి చేయటం- ఇద్దరి లక్ష్యం నెరవేరింది. తదుపరి నేను మేనేజర్‌గా ఉ దత్తాత్రేయ గారికి మఠంలో మరొక గౌరవ సముచిత గౌరవ స్థానం ఇవ్వడానికి ఇప్పటికే ముగ్గురం ఒక అంగీకారానికి వచ్చాం. నైతిక విలువలకు కట్టుబడి తమ నియోజకవర్గం కాకపోయినా నన్ను నమ్మి నాకు ప్రిన్సిపల్‌గా సముచిత గౌరవ స్థానం ఇచ్చిన మా కళాశాల చైర్మన్ ఉ మాజీ ఎమ్మెల్యే శ్రీ వడ్డమాను శివరామ కృష్ణా రావు గారి నమ్మకాన్ని పోగొట్టుకోకుండా ఈ విద్యా సంవత్సరం పూర్తి అయ్యేవరకు కళాశాలలో పనిచేస్తాను అని బావలతో చెప్పాను. ఇప్పటికే మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వెంకటాద్రి స్వామి వారు అధికారికంగా నాకు మేనేజర్‌గా బాధ్యతలు ఇవ్వడానికి అధికారిక ఉత్తర్వులు కూడా ఇచ్చారు మరియు మేనేజర్ ఈశ్వరాచారి గారు ఇందులకు అంగీకారం తెలుపుతూ సంతకం కూడా చేశారు. ఆర్థిక అంశాలు, పరిపాలన మరియు సిబ్బందితో ఎలా వ్యవహరించాలో నాకు సంపూర్ణ పరిపాలన అనుభవం ఉంది. ఈ టాపిక్ పై వివాదం అనవసరం. ఎవరైనా ఈ విషయంలో వేలు పెట్టి లబ్ధి పొందాలని చూస్తే భంగపాటు మాత్రమే మిగులుతుంది అని తెలియజేస్తున్నాను. ఒకరితో మొదలై వివాదం పెద్దది కాకుండా ముందుగా ఈ విషయం తెలియచేస్తున్నాను. మా కళాశాలలో పరీక్షలు ముగిసిన పిదప మఠంలో నేను బాధ్యతలు స్వీకరించబోతున్నాను. ఇది తథ్యం! అర్జునుడికి శ్రీకృష్ణుడిలా నేను, రాముడికి లక్ష్మణుడిలా దత్తాత్రేయ గారు కలిసి ధర్మరాజు తరహా శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వామి వారి పాలనలో మఠం అభివృద్ధి దిశగా, భక్తులకు వసతి భోజన దర్శన సౌకర్యాలు కల్పించేలా అందరి మన్ననలు పొందేలా మేం ముగ్గురం పని చేస్తాం అని మాటిస్తున్నాం. అంతవరకు సహనం పాటించమని సలహా ఇస్తూ మఠంలో మార్పు మీకు అందరికీ అతి త్వరలో కనపడుతుంది అని తెలియచేస్తున్నాను.

# బడ్జెట్ వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బడ్జెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు.

బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చిన 5 కీలక రంగాలు ఇవే:

వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు..

రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు..

రేవంత్ సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు.

ప్రజా పాలన-ఆరు గ్యారెంటీలు

మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసరమైన నిధులను పుష్కలంగా కేటాయించారు.

మౌలిక సదుపాయాలు మూలధన వ్యయం: రూ. 47,267 కోట్లు..

రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు.

సామాజిక భద్రత బీమా పథకాలు

ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగు.

# వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



6 గ్యారంటీలకు 50,713కోట్లు, రైతు భరోసాకు 18,000 కోట్లు, చేయుతకు 14,861 కోట్లు, ఇందిరమ్మ ఇండ్లకు 5,500 కోట్లు, మహాలక్ష్మికి 4,305 కోట్లు, సన్న వడ్ల బోనస్ కు 3,500 కోట్లు, గృహ జ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ 2,080 కోట్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ 1,143 కోట్లుమహాలక్ష్మి పథకం కింద ఎల్పిజి సబ్సిడీ 723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 600 కోట్లు, పవర్ సబ్సిడీకి 14,000 కోట్లు, బియ్యం సబ్సిడీ 3,000 కోట్లు, కల్యాణలక్ష్మి- షాది ముబారక్3,683, విద్యార్థుల డైట్ ఛార్జీలు 2,170 కోట్లు, స్కాలర్‌షిప్‌లకు 4,343 కోట్లు,

తప్పనిసరి కార్యాలయ ఖర్చులు2,323 కోట్లు, పంచాయతీరాజ్ రోడ్లకు 2, 062 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు 6416కోట్లు, హ్యాంమ్ రోడ్లకు 3053కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డుకు 1525కోట్లు, రాజీవ్ యువ వికాసానికి 5800 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్కు 5000కోట్లు, ఇందిరమ్మ కుటుంబజీవిత బీమాకు 4000 కోట్లు, పంట బీమా పథకానికి 1886 కోట్లు, మూసి రివర్ ఫ్రంట్ కు1500కోట్లు, జఖ=జు ఏరియా అభివృద్ధికి 2654కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీంకు 1056కోట్లు, ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు 1500 కోట్లు..

## 23న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ రథోత్సవ వేడుకలు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ఎద్దుల దొడ్డి గ్రామం నందు వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ రథోత్సవ వేడుకలు 23వ తేదీ, సోమవారం రోజున నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు,నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సోమవారం రోజున ఉదయం వేకువ జామున వేద పండితుల ఆధ్వర్యంలో వినాయక పూజను నిర్వహించి,అనంతరం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి కళ్యాణ స్నానాలు నిర్వహించి పంచభూతాల సాక్షిగా అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు వీరభద్ర స్వామి భక్తులు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి రథోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణం, రథోత్సవం సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు,నీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ రాముల విజయ్ తెలియజేశారు.

# ఉగాది పండుగ సందర్భంగా ఎర్రగుడి గ్రామం నందు రాతిదూలం పోటీలు

**పోటీలను ప్రారంభించి,విజేతలకు నగదును అందజేసిన బాడదా కార్తీక్.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





మండల పరిధిలోని గల గుత్తి ఎర్రగుడి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఎద్దుల బండలాగుడు పోటీలను గ్రామ పెద్దల సమక్షంలో బాడదా కార్తీక్ గురువారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఎంతగానో ప్రోత్సహించి పోటీలను ప్రారంభించినందున గ్రామ రైతులు, గ్రామ పెద్దలు బాడదా కార్తీక్ ను శాలువాను కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ బండలాగుడు పోటీలలో 8 జతల కాడెలు పాల్గొన్నారు. హోరా హోరీగా జరిగిన బండలాగుడు పోటీలలో ప్రతిభ కనబరిచిన వృషభ యజమానులకు బాడదా కార్తీక్ మొదటి బహుమతిగా 15000 రూపాయలను,రెండవ మరియు మూడవ బహుమతులుగా 10 వేలను మరియు 5 వేలను గ్రామ పెద్దలు గెలుపొందిన వృషభ యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా బాడదా కార్తీక్ మాట్లాడుతూ ఉగాది పండుగ అనేది రైతులకు ఎంతో ముఖ్యమైన పండుగని,ఉగాది పండుగ సంతోషంగా నిర్వహించుకోని రైతులు సంతోషంగా ఉండాలని గ్రామాలలో ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాడదా కౌశిక్, గ్రామ పెద్దలు,ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి కళ్యాణోత్సవం ఏర్పాట్లపై: ఈవో సమీక్ష సమావేశం

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో 27-03-2026 జరగబోయే శ్రీరామనవమి కళ్యాణోత్సవం ఏర్పాట్లలో భాగంగా,ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. దర్శనం, తాగునీరు, ప్రసాదం, పార్కింగ్, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేలా సమన్వయంతో పనిచేయాలని ఈవో పేర్కొన్నారు.

# సచివాల ఆరోగ్య కార్యకర్తల సమస్యలు పరిష్కరించండి



**ఉదయం న్యూస్ అల్లూరి సీతారామరాజు**

జిల్లా పాడేరు :జిల్లా కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో సచివాల ఆరోగ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి లింగేరి సుందర్ రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా పరిషత్ పరిధిలో పనిచేస్తున్న సచివాలయ ఆరోగ్య కార్యకర్తల సమస్య లను పరిష్కర రించాలని పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో సచివాలయ ఏ. ఎన్. ఎం. ల తో మండల డెవలప్మెంట్ అధికారి పింఛన్ పంపిణీ కార్యక్రమం

మాత్రమే చేయిస్తు మిగిలిన పని దినాల్లో వైద్య ఆరోగ్యశాఖలోని విధులు నిర్వహించేలా జరుగుతుండగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏఎన్ఎం లతో మాత్రం ఒకేసారి వైద్య ఆరోగ్య శాఖలోని పనులు ఎం పి డి ఓ చెబుతున్న పనులు చేస్తూ తీవ్ర ఒత్తిడికి గురై మానసికంగా నలిగిపోతున్నారు. భవిష్యత్ లో ఇటువంటి పరిస్థితి కొనసాగితే తట్టుకోలేని కొంత మంది ఉద్యోగులు బి.పి షుగర్ వ్యాధిగ్రస్తులై వారి ప్రాణాలకె ప్రమాదాలు ఏర్పడుతుందని కావున ఉన్నతధికారులు వెంటనే స్పందించి సచివాలయం ఏ ఎన్ ఎం లు పూర్తిగా వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు.

ముఖచిత్ర హాజరు విషయంలో సచివాలయ ఏఎన్ఎం లకు సచివాలయంలోనే ఫేసియల్ హాజరు వేసుకునే విధానం కాకుండా వారు పని చేస్తున్న గ్రామాల్లో ఫేసియల్ హాజరు వేసుకునే లాగా టెక్నికల్ ప్రాబ్లం ని క్లియర్ చేయాలని, సచివాలయ ఏఎన్ఎంలు సెలవు పెట్టుకున్నప్పుడు ఆ సెలవును వైద్యాధికారి రెగ్యులైజేషన్ చేసేలాగా ఆదేశాలు ఇవ్వాలని ఇలా చేయకపోవడం వల్ల చాలామందికి జీతం లో కోతపడుతుందని, ప్రభుత్వం జారీ చేసిన సాధారణ సెలవులు వాడుకునే అవకాశం లేకుండా పోతుందని ఆయన అన్నారు. చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సచివాలయ ఏఎన్ఎంలపై అదనపు భారం పెడుతూ మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నట్లు ఉద్యోగులు వేదనకు గురౌతున్నట్లు తెలుస్తుందని అటువంటి పరిస్థితిని మార్చాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి ఉంటుందని ఎల్ సుందర్ రావు గారు పత్రిక ముఖంగాతెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తాత్కాలిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అరకు క్లస్టర్ అధ్యక్షురాలిగా- తుల బొంతి, చింతపల్లి అధ్యక్షురాలిగా - కుడుముల అంబిక, పాడేరు క్లస్టర్ అధ్యక్షులురాలిగా - రమణమ్మ ను, మిగిలిన ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు.

## పలు ఆలయాల్లో ఉగాది పర్వదిన వేడుకలు.



**ఉదయం న్యూస్ రుద్రవరం.**

మండల కేంద్రం రుద్రవరం తో పాటు పలు ఆలయాలలో పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం సాయంత్రం పడమటి వీధి లోగల ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి

ని భక్తులు దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమాలలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ అర్చకులు వారణాసి గోపిశర్మ భక్తులకు పంచాంగ శ్రవణం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు.

శాలివాహనుడు పట్టాభిషక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయం; లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది అని తెలియజేశారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రెస్ మీట్ కామెంట్స్.



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా శుక్రవారం నాడు ప్రెస్ మీట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల ప్రియా మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎలా పనిచేస్తున్నారో ప్రజలందరూ చూస్తున్నారు, ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో ఉన్న ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒకటి చేసి చూపిస్తున్నారు. ఆరోజు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను మరియు నిరుద్యోగ యువతీ యువకులను జాబుల పేరుతో నిండా ముంచారని, లోకేష్ అన్న పాదయాత్రలో నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలు మరియు రైతుల సమస్యలు ఎన్నో విన్నారు. అవన్నీ గత ప్రభుత్వంలోగా కాకుండా కూటం ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

ఉగాది రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి నారా లోకేష్ అన్న జాబ్ కాలండర్ రిలీజ్ చేయడం జరిగిందని ఇది రెండవ జాబ్ క్యాలెండర్, మొదటి జాబ్ క్యాలెండర్లో 15 వేల ఉద్యోగాలు రెండవ జాబ్ క్యాలెండర్లో పదివేల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయడం జరిగిందని,

అధికారంలో వచ్చిన 20 నెలల్లో స్వల్ప కాలంలోనే సుమారు 6,28,347, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ యువతీ యువతకు అండగా ఉంటున్న మాటలే పెట్టుకున్న కూటమి ప్రభుత్వంకు, ప్రజలందరి తరపున మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

పదివేల ఉద్యోగాల్లో భాగంగా 2600 పైగా టీచర్ పోస్టులు, 1500 అధ్యాపక పోస్టులు,1400 కానిస్టేబుల్ ఉద్యోగాలకు భర్తీకి శ్రీకారం, 600 గ్రూప్ పోస్టులకు క్యాలెండర్ లో చేర్చడం జరిగింది, ఇదే కాకుండా ఆళ్లగడ్డ ప్రాంతంలో మాట ఇచ్చిన ప్రకారం 5000 ఉద్యోగాలకు గాను ఇప్పటికే 700 ఉద్యోగాలు ఇప్పిచ్చడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# వివిధ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు:ఏయే శాఖకు ఎంతంటే!




**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

వివిధ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు ఏయే శాఖకు ఎంతంటే,మార్చి 20, 2026న విడుదలైన రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు గణనీయమైన కేటాయింపులు జరిగాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.33,688 కోట్లు, రైతు సంక్షేమానికి రూ.23,179 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.21,285 కోట్లు, విద్యా రంగానికి రూ.26,674 కోట్లు, వైద్య రంగానికి రూ.13,679 కోట్లు కేటాయించారు. అలాగే, పట్టణాభివృద్ధికి రూ.17,907 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.22,615 కోట్లు, శాంతి భద్రతలకు రూ.11,907 కోట్లు, రవాణా శాఖకు రూ.12,759 కోట్లు కేటాయింపులు జరిగాయి. గృహ నిర్మాణం, పరిశ్రమలు, పర్యాటకం, చేనేత, పశుసంవర్ధక, కార్మిక, మహిళా శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ రంగాలకు కూడా నిధులు కేటాయించారు.

# అకాల వర్షాలతో దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించిన కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాల్లో విస్తృతంగా పండ్ల తోటలు సాగు చేయబడుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో అరటి పంట ప్రధానంగా సాగు అవుతోంది. నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రైతులకు చేతికి వచ్చిన అరటి పంట తీవ్రంగా దెబ్బతిన్నది.ఈ నేపథ్యంలో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం కాశినాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామాన్ని సందర్శించి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి. బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు..ఇటుకలపాడు సహా సమీప గ్రామాల్లో కూడా పంట నష్టం జరిగినట్లు స్థానికులు తెలియజేయగా, ఆ విషయాన్ని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ గమనించారు. ఈ మూడు మండలాల్లో సుమారు 3 వేల ఎకరాల్లో అరటి సాగు జరుగుతుందని, ఇది రైతుల ప్రధాన ఆదాయ వనరుగా ఉందని తెలిపారు.ఈ ప్రాంతంలో శీతల గిడ్డంగులు ఏర్పాటు చేస్తే రైతులకు మరింత ఉపయోగంగా



ఉంటుందని దాని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవినేని వెంకటసుబ్బారెడ్డి, మురుగు సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, గజ్జల గోపిరెడ్డి, బూసి రామ సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, అంకాల రెడ్డి, శ్రీనివాసులు నందమూరి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సూర్య నారాయణ రెడ్డి, దుర్గారావు, విజయ భాస్కర్ రెడ్డి, బాలయ్య రామకృష్ణయ్య, రామకృష్ణయ్య, అడవి రాముడు కృష్ణ, కృష్ణ, వెంకటేష్, నాగ సుబ్బారెడ్డి, రాము, మంత్రి రెడ్డి తదితరులు.అలాగే బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, చెరుకూరి

రవికుమార్,అరవ శ్రీనివాసులురెడ్డి,చెంద్రాయుడు, చిన్న వెంకట సుబ్బయ్య,బాదిరెడ్డి వీరా రెడ్డి, ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్

స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య,అశోక్ కుమార్ రాజు,ప్రహ్లాద్ రెడ్డి,పాముూరి బాలి రెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి,మాచుపల్లి కృష్ణారెడ్డి,సిమెంట్ వెంకట సుబ్బారెడ్డి,బిజివేముల చంద్ర శేఖర్ రెడ్డి,గురుప్రసాద్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,బ్రహ్మదండ ,శ్రీనివాసులు,కోటపాటి పెంచలయ్య, అందూరు వెంకట సుబ్బా రెడ్డి, పురుగూటి నాగ సుబ్బారెడ్డి, మంత్రి రెడ్డి సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి ఇటుకలపాడు రామచంద్రయ్య, నల్లమల్ల చంద్రశేఖర్ రెడ్డి,వడమాను శ్రీనివాసులు రెడ్డి, వడ్డమను శ్రీనివాసులురెడ్డి, శ్రీరాములు, జక్కుల పవన్,తదితర తెలుగుదేశం పార్టీ సావిశెట్టిపల్లి, ఇటుకుల పాడు, ఆకుల నారాయణపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్..ఆరు గ్యారంటీలకు రూ.50,713 కోట్లు కేటాయింపు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ బడ్జెట్ ఆరు గ్యారంటీలకు రూ.50,713 కోట్లు కేటాయింపు

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో రూ.3,24,234 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో ఆరు గ్యారంటీలకు రూ.50,713 కోట్లు కేటాయించారు. రైతు భరోసాకు రూ.18,000 కోట్లు, చేయూతకు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇండ్లకు రూ.5,500 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు, సన్న వడ్ల బోనస్‌కు రూ.3,500 కోట్లు, గృహ జ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కి రూ.2,080 కోట్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీకి రూ.1,143 కోట్లు, మహాలక్ష్మి పథకం కింద ఎల్పిజి సబ్సిడీకి రూ.723 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

# యుద్ధాల్లో "బలి అవుతున్న బాల్యం.?

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా మొదటగా నశించేది మానవత్వం, ఎక్కువగా నష్టపోయేది బాల్యం. బాంబులు పడుతున్నప్పుడు కూలిపోతున్నది కేవలం భవనాలు కాదు. వేలాది బాలల కలలు, భవిష్యత్తు కూడా. ఉక్రెయిన్, గాజా, ఇరాన్ వంటి ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు లక్షలాది పిల్లలను అనాథలుగా, శరణార్థులుగా మార్చుతున్నాయి. చదువు, ఆరోగ్యం, భద్రత వంటి ప్రాథమిక హక్కులు కూడా వారికి అందకుండా పోతున్నాయి..బాలలు యుద్ధాలకు కారణం కాకపోయినా, ప్రతి యుద్ధంలో అత్యధికంగా బాధపడుతున్నవారు వారే, అందుకే బాలల హక్కులను కాపాడటం అంటే యుద్ధాలను ఆపడం, శాంతిని కాపాడటం.

యుద్ధాల వెనుక అసలు కారణాలు:

ప్రపంచంలో ఎక్కువ యుద్ధాలు ప్రధానంగా నాలుగు అంశాల కోసం జరుగుతున్నాయి. మొదటిది రాజకీయ అధికారం. కొంతమంది నాయకులు 'విదేశీ శత్రువు' అనే బూచిని సృష్టించి జాతీయతను రెచ్చగొట్టి తమ అధికారాన్ని పటిష్ట పరుచుకుంటారు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు అన్నారు. రెండవది ఆయుధ వ్యాపారం. ఆయుధ తయారీ సంస్థలు ప్రపంచంలో అత్యధిక లాభాలను పొందే రంగాల్లో ఒకటి. యుద్ధం మొదలైతే కోట్ల డాలర్ల వ్యాపారం జరుగుతుంది. మూడవది సహజ వనరులపై ఆధిపత్యం. చమురు, గ్యాస్, ఖనిజాలు, నీరు వంటి వనరుల కోసం యుద్ధాలు జరుగుతున్నాయి. నాలుగవది మతం లేదా జాతీయత. ఇవి చాలాసార్లు నిజమైన కారణాలు కాకుండా ప్రజలను యుద్ధానికి ప్రేరేపించే ఒక ముసుగుగా ఉపయోగపడతాయి. ఈ నాలుగు కారణాల్లో ఒక్కటి కూడా సాధారణ ప్రజల ప్రయోజనం కోసం కాదు. లాభం కొద్ది మందికి, నష్టం కోట్లాది మందికి..



మొదట బలయ్యేది బాలలే?

ఆధునిక యుద్ధాల్లో మరణించే వారిలో ఎక్కువ మంది సైనికులు కాదు, సాధారణ ప్రజలు. అందులో పెద్ద భాగం బాలలే. అంతర్జాతీయ సంస్థల నివేదికల ప్రకారం ఆధునిక యుద్ధాల్లో సుమారు 90 శాతం మరణాలు సాధారణ ప్రజలవే. బాలలను కోల్పోతే మనం మన భవిష్యత్తును కోల్పోతున్నాం. ఎవరి లాభంకోసమైనా బాలల రక్తాన్ని ఖర్చు చేయడం మానవత్వానికే మచ్చ.

బాలలు యుద్ధాలకు కారణం కాదు..

కానీ ప్రతి యుద్ధంలో పెద్ద సంఖ్యలో బాధితులు వారే.

ఉక్రెయిన్ యుద్ధం-బాలల జీవితాలపై ప్రభావం.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగేళ్లుగా కొనసాగుతోంది.

దీని ప్రభావం లక్షలాది కుటుంబాలపై పడింది. నివేదికల ప్రకారం 2022 నుంచి కనీసం 3200 మంది బాలలు చనిపోయారు లేదా గాయపడ్డారు. ఒక్క 2025లోనే 92 మంది బాలలు మరణించగా, 652 మంది గాయపడ్డారు. దేశంలోని మూడింట ఒక వంతు బాలలు మానసిక గాయాలకు గురయ్యారు. పాఠశాలలు ధ్వంసం కావడం, విద్యుత్ సౌకర్యాలపై దాడులు జరగడం వల్ల పిల్లలు చదువు, ఆరోగ్య సేవలు కోల్పోతున్నారు. చాలామంది శరణార్థులుగా మారిపోయారు..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు తెలిపారు.

# రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కోసం నూతన విశ్రాంతి గదిని: ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలీస్ సిబ్బంది సంక్షేమం మరియు పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారంనాడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన విశ్రాంతి గదిని ప్రారంభించారు.

?ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి మానసిక ప్రశాంతత, శారీరక విశ్రాంతి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం, సౌకర్యాల విషయంలో రాజీ పడబోమని, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారుఅన్ని పోలీస్ స్టేషన్ లో మౌలిక సదుపాయాలను ఆధునీకరించి, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించడానికి విభాగం కట్టుబడి ఉందని సీపీ తెలిపారు. తగిన విశ్రాంతి పొందిన అధికారులు అత్యవసర సమయాల్లో మరియు ప్రజలకు సేవ చేయడంలో మరింత చురుగ్గా,సమర్థవంతంగా పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, రూరల్ ఏసీపీ విజయకుమార్, ట్రాఫిక్ ఏసీపీ వెంకటస్వామి, రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తో పాటు ఎస్సై లు నరేష్,లక్ష్మా రెడ్డి లతో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి కార్యాలయంలో ఉగాది వేడుకలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ వారి కార్యాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ గారు మాట్లాడుతూ, ఉగాది పర్వదినం తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ అని తెలిపారు. పంచాంగ శ్రవణం ద్వారా రాబోయే సంవత్సరంలో జరిగే గ్రహగతులు, వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులు, ప్రజల ఆర్థిక స్థితిగతులపై అవగాహన కలుగుతుందని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముకలుగా ఉన్నారని పేర్కొంటూ, ఈ సంవత్సరంలో



మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు .ప్రజలందరూ

కొత్త సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్రం మరియు బద్వేలు నియోజకవర్గం మరింత

అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హాజరైన వారికి పంచాంగ పుస్తకాలు ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.

# ఉగాది రోజున త్రైత సిద్ధాంత తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన నాయకులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ రోజున ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు ప్రబోధానంద యోగీశ్వరుల తుగ్గలి కమిటీ శిష్యుల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల గ్రంధాలయ శాఖ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి లు త్రైత సిద్ధాంతం యొక్క పరాభవ నామ సంవత్సర తెలుగు క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు.అదేవిధంగా వైయస్సార్సీపి రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ప్రబోధా సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో రైతు సిద్ధాంత నూతన తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు మరియు రైతులకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఉగాది పండుగను ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని వారు తెలియజేశారు.అనంతరం తుగ్గలిలో ప్రజలకు త్రైత శకం క్యాలెండర్ ను కమిటీ సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి కమిటీ సభ్యులు వెంకటేష్,చెన్నయ్య, ధనుంజయ,నీలిమ,సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం మండల స్థాయి అధికారి గ్రీవెన్స్ కు హాజరు కావాల్సిందే,

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు .

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

## పిజిఆర్ఎస్ కు 43 అర్జీలు

## రెవెన్యూ క్లినిక్ కు 9 అర్జీలు

**ఉదయం న్యూస్ ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు), మర్చి 20,**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 43, రెవెన్యూ క్లినిక్ కు 9 వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ , ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డిఓ లోకేశ్వరావు లతో కలసి సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లు,విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను



స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కరం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు చర్యలు ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో వచ్చే అర్జీలను మండల్ స్థాయి లోనే పరిశీలించినట్లయితే, జిల్లాస్థాయిలో ప్రజా ఫిర్యాదులు తగ్గుతాయని తద్వారా వాటిని వెంటనే పరిష్కరించగలరని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధుల నుండి వచ్చే గ్రీవెన్స్ ను కూడా నిర్ణీత గడువులోపు అర్జీ దారంతో మాట్లాడే సమస్యను పరిష్కారించి, గ్రీవెన్స్ హోటల్ లో అప్లోడ్ చేసి ఫిర్యాదును క్లోజ్ చేయాలన్నారు. అప్పుడు మాత్రమే పోర్టల్లో పెండింగ్ లేకుండా ఉంటుందని లేకుంటే పదేపదే అప్లికేషన్ రిపీట్ అవుతుందని తెలియజేశారు.

గ్రీవెన్స్ లో అర్జితాలు ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు. అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని,అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీయఎ.ఖజూ.స్త్రశీఱ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐవి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులు లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సమస్య ఎందుకు పరిష్కారం కాదో బాధ్యతగా ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించేటప్పుడు కచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డులను తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలన్నారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రుణం తిరిగి చెల్లించిన అంబానీ.. దూసుకెళ్తున్న రిలయన్స్ షేర్లు..



ఒకప్పుడు దిగ్గజ పారిశ్రామికవేత్తల్లో ఒకరిగా ఉన్న అనిల్ అంబానీ.. తర్వాతి కాలంలో తన ప్రాభవాన్ని కోల్పోయారు. అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈ క్రమంలోనే తన కంపెనీల షేర్లు కూడా కుదేలయ్యాయి. గరిష్ట స్థాయిల నుంచి దిగొచ్చాయి. అయితే ఇప్పుడు ఒక సానుకూల ప్రకటనతో షేర్లు దూసుకెళ్తున్నాయి. వరుసగా అప్పర్‌సర్క్యూట్లు కొడుతుండటం విశేషం.
అనిల్ అంబానీ.. ఒకప్పుడు తన సోదరుడు ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, భారత్‌లోనే అత్యంత కుబేరుడు అయిన ముకేశ్ అంబానీ కంటే అత్యంత ధనవంతుడు. అయితే కాలం గడుస్తున్న కొద్దీ అనిల్ అంబానీ తన సంపద కోల్పోతూ వచ్చారు. బ్యాంకుల వద్ద అప్పులు ఎక్కువగా తీసుకొని వాటిని చెల్లించలేకపోయారు. వ్యాపారాల్లో నష్టాలు వచ్చాయి. దీంతో అంబానీ ఒక దశలో దివాలా తీసినట్లు స్వయంగా ప్రకటించారు. వేల కోట్లుగా ఉన్న ఆస్తులు వందల కోట్లకు చేరాయి. అనిల్ అంబానీకి ఇక ఇప్పుడు మంచి రోజులు వచ్చిన ట్లే కనిపిస్తోంది. ఇన్ని రోజులు మీడియాకు దూరంగా ఉన్న ఆయన కొద్ది రోజుల కిందట ముకేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ కార్యక్రమంలో కనిపించారు. తాజాగా అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ.. ఐసీఐసీఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డీబీఎస్ బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాల్ని సెటిల్ చేసినట్లు తెలిసింది. ఈ క్రమం లోనే రిలయన్స్ పవర్ షేర్లు ఇవాళ్టి సెషన్‌లో దూసుకెళ్లాయి. ప్రస్తుతం వార్త రాసే సమయం లో దాదాపు 5 శాతం లాభంతో రూ. 23.90 వద్ద ఉంది. ఇక గత 5 రోజుల్లో చూసుకుంటే ఏకంగా 20 శాతానికిపైగా షేరు పుంజుకుంది. ఈ స్టాక్ ఏడాది వ్యవధిలోనే ఏకంగా 130 శాతానికిపైగా ఎగబాకింది.
రిలయన్స్ పవర్ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 33.15 కాగా.. కనిష్ట విలువ రూ. 9.05 గా ఉంది. గత నాలుగేళ్లలో ఈ స్టాక్ 2 వేల శాతానికిపైగా పెరిగింది. 2020 మార్చి 27న రూ.1.13 వద్ద ఉండగా.. ఇప్పుడు రూ. 23 లెవెల్‌కు చేరుకుంది. రిలయన్స్ పవర్ ఎంక్యాప్ ప్రస్తుతం రూ. 9.11 వేల కోట్లుగా ఉంది. మరోవైపు రిలయన్స్ పవర్ పేరెంట్ కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా జేసీ ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి రూ. 2100 కోట్ల మేర బకాయిలు ఉండగా.. దీనిని కూడా తిరిగి చెల్లించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ స్టాక్ కూడా భారీగా పెరుగు తోంది. ఇవాళ 5 శాతాని కిపైగా పెరిగి ఇంట్రా డేలో రూ. 253.40 వద్ద గరిష్టాన్ని తాకింది. ఇది 5 రోజుల్లో 27 శాతా నికిపైగా పెరగడం విశేషం. 6 నెలల్లో 44 శాతానికిపైగా ఎగబాకిం ది. ఏడాదిలోనే 70 శాతం పుంజుకుంది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 9.91 వేల కోట్లుగా ఉంది. ఇక రానున్న రోజుల్లో కూడా ఈ షేర్లు పెరిగే అవకాశాలే ఉన్నట్లు తెలుస్తోంది.

# క్రెడిట్ కార్డ్ బిల్లు కట్టలేకపోతున్నారా?




క్రెడిట్ కార్డుల వినియోగం ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిందని చెప్పొచ్చు. అత్యవసర సమయాల్లో ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది క్రెడిట్ కార్డు బిల్లును సకాలంలో చెల్లించలేక ఇబ్బందులు పడుతుంటారు. వారి కోసం ఒక మంచి ఆప్షన్ ఉందని తెలుసా? అదే క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్. మరి ఇప్పుడు దీని గురించి తెలుసుకుందాం.
మీరు క్రెడిట్ కార్డు వాడుతున్నారా? మరి బిల్లు సకాలంలో చెల్లిస్తున్నారా? చాలా మంది ఈ రోజుల్లో క్రెడిట్ కార్డుల్ని ఎక్కువ వినియోగించి పరిమితికి మించి ఖర్చులు చేస్తున్నారు. ఇక దానిని గడువులోగా చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటప్పుడు ఆ బిల్లును ఇతర క్రెడిట్ కార్డుకు బదిలీ చేసుకోవచ్చని తెలుసా. క్రెడిట్ కార్డు చెల్లింపుల విషయంలో బ్యాలెన్స్ బదిలీ అనేది ఒక రక్షణ ఆయుధంగా పనిచేస్తుంది. ఇప్పుడు ఈ బ్యాలెన్స్ బదిలీ అంటే ఏంటో చూద్దాం. మీ దగ్గర రెండు క్రెడిట్ కార్డులు ఉన్నాయనుకుందాం. దాంట్లో మొదటి క్రెడిట్ కార్డుపై బిల్లు బకాయి ఉంది. అయితే మీరు బిల్లు చెల్లించడానికి నగదు లేకుంటే.. మొదటి క్రెడిట్ కార్డులోని బ్యాలెన్స్‌ను రెండో క్రెడిట్ కార్డుకు ట్రాన్స్‌ఫర్ చేసి కొన్నాళ్ల తర్వాత (బిల్లింగ్ సైకిల్ ప్రకారం) బిల్లు చెల్లించొచ్చు. క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్ బదిలీ కోసం నెట్ బ్యాంకింగ్ సహా ఆయా క్రెడిట్ కార్డుల కస్టమర్ కేర్‌ను సంప్రదించొచ్చు. క్రెడిట్ కార్డు బిల్లు సకాలంలో చెల్లించని పక్షంలో డిఫాల్ట్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సందర్భంలోనే బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ ఉపయోగపడుతుంది. డిఫాల్ట్ అవ్వకుండా కాపాడుతుంది. మీ దగ్గరుండే అదనపు క్రెడిట్ కార్డుకు గల 30-45 రోజుల బిల్లింగ్ సమయాన్ని ఉపయోగించుకోవచ్చు.
బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ సేవలపై రుసుములు, ఇతర వడ్డీ వంటివి అమలవుతాయి. ఈ సేవలపై 1 నుంచి 5 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీ ఉండొచ్చు. రెండో కార్డుపై కూడా నిర్దేశిత పరిమితి (30-45 రోజులు) దాటాక వడ్డీ రేటు వర్తిస్తుంది. ఇవి బ్యాంకుల్ని బట్టి మారుతుంటాయి. బిల్లు చెల్లించేందుకు తక్కువ టైంలో లోన్ పొందలేని పరిస్థితుల్లో ఉన్నవారు, ఇప్పటికే రుణ భారంతో ఇబ్బంది పడేవారు బకాయిల్ని చెల్లించేందుకు ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చు. ఇక క్రెడిట్ కార్డు బకాయి బ్యాలెన్స్ ఎక్కువగా ఉన్నప్పుడు పర్సనల్ లోన్ ఎంచుకోవచ్చు. దీంట్లో లోన్ తీర్చే వ్యవధి ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే హోం లోన్ ఉన్న వారు టాప్ అప్ హోం లోన్ పరిశీలించొచ్చు. తరచుగా బ్యాలెన్స్ బదిలీ అవకాశాన్ని ఎంచుకున్నప్పుడు క్రెడిట్ స్కోరు తగ్గే అవకాశం ఉంటుంది. లోన్ పొందడంతో పాటు కొత్త క్రెడిట్ కార్డుల ఆమోదం కూడా కష్టతరమవుతుంది.

# మళ్లీ భారీగా జంప్.. లేటెస్ట్ రేట్లు ఇవే..



యూఎస్ ఫెడరల్ రిజర్వ్ దెబ్బకు బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత కొంత కాలంగా ఫెడ్ వడ్డీ రేట్లను పెంచిన సమయంలో.. డాలర్, బాండ్ ఈల్డ్స్‌కు మంచి డిమాండ్‌తో బంగారం ధరలు పడిపోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొన్ని దఫాలుగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చింది. ఈ క్రమంలో కాస్త అటూఇటుగా కదలాడాయి. అయితే ఇటీవల కొంత కాలంగా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని సంకేతాలు వినిపిస్తున్నాయి. దీంతో గోల్డ్ రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. ఇవాళ ఫెడ్ సమావేశం నిర్ణయాలు వెలువడనున్నాయి. ఈసారి వడ్డీ రేట్లు తగ్గిస్తుందా? తగ్గించేదానిపై ఏమైనా సంకేతాలిస్తుందా? అనేదానిపైనే అందరి దృష్టి నెలకొంది. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లు పెంచితే.. బంగారం ధరలు పడుతుంటాయి. అదే తగ్గిస్తే మాత్రం.. బంగారం ధరలు అడ్డూఅదుపూ లేకుండా పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడు బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఇంటర్నేషనల్ మార్కెట్లలో పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 2158 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మరోవైపు స్పాట్ సిల్వర్ రేటు 25 డాలర్ల దిగువకు చేరింది. ఇక డాలర్‌తో చూస్తే రూపాయి మారకం విలువ పతనమైంది. ప్రస్తుతం రూ .83.048కి చేరింది. ఇక దేశీయ మార్కెట్లలో పుత్తడి ధరలు ఎగబాకుతున్నాయి. ఒకరోజు స్వల్పంగా తగ్గితే.. మరుసటి రోజు అంతకుమించి పెరుగుతూ వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో బంగారం ధర 22 క్యారెట్లపై రూ. 420 పెరగ్గా.. తులానికి రూ. 60,800 మార్కుకు చేరింది. ఇక 24 క్యారెట్స్ పసిడి ధర రూ. 460 ఎగబాకి 10 గ్రాములపై రూ. 66,330 మార్కు వద్ద ట్రేడవుతోంది. కిందటి రోజు బంగారం ధరలు వరుసగా రూ. 210, రూ. 230 చొప్పున తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా గోల్డ్ రేట్లు ఎగబాకాయి. ఇక్కడ ప్రస్తుతం తులం బంగారం రేటు 22 క్యారెట్లపై రూ. 420 పెరిగి రూ. 60,950 వద్ద ఉండగా.. 24 క్యారెట్స్ స్వచ్ఛమైన బంగారం రేటు రూ. 460 ఎగబాకి రూ. 66,480కి చేరింది. ఇక బంగారం రేట్లు పెరిగిన తరుణంలో వెండి ధరలు కూడా ఎగబాకాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఇది రూ. 300పెరిగి రూ. 77,300 మార్కు వద్ద కదలాడుతోంది. మరోవైపు హైదరాబా ద్‌లో వెండి ధర రూ. 300 పెరిగి రూ. 80,300 మార్కు వద్ద కొనసాగుతోంది. బంగారం, వెండి ధరలు ప్రాంతాల్ని బట్టి మారుతుంటాయి. స్థానిక పన్ను రేట్లు ఈ ధరల్ని ప్రభావితం చేస్తుంటాయి.

# లక్షల్లో సిమ్ కార్డుల రద్దుకు కేంద్రం ఆదేశాలు..



సిమ్ కార్డులకు సంబంధించి ఎన్నో స్కామ్స్ బయటపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో నకిలీ లేదా తప్పుడు సిమ్‌కార్డుల్ని ఏరివేసేందుకు చర్యలు చేపట్టింది ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం. దీని కోసం ప్రత్యేక విభాగం రంగంలోకి దిగింది కూడా. ఏకంగా భారత్‌లో 21 లక్షలకుపైగా సిమ్ కార్డులు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించింది. భారత్‌లో దాదాపు 21 లక్షలకుపైగా సిమ్ కార్డులు.. తప్పుడు/నకిలీ ప్రూఫ్స్ ఆధారంగా జారీ అయినట్లు తెలిసింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ వెల్లడించింది. తమ విశ్లేషణలో ఇది తేలిందని పేర్కొంది. ఈ మేరకు తాము ఇప్పటికే ఎయిర్‌టెల్, జియో సహా వొడాఫోన్ ఐడియా సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు స్పష్టం చేసింది. ఇప్పటికే కొన్ని అనుమానాస్పదంగా అనిపించిన నంబర్ల లిస్ట్ విడుదల చేసి.. వాటి పత్రాల్ని తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అవి బోగస్ ప్రూఫ్స్ అని తేలిదే వెంటనే సదరు సిమ్ కార్డుల్ని రద్దు చేయాలని తెలిపింది డీఓటీ.
దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 114 కోట్ల మొబైల్ కనెక్షన్లను డీఓటీకి చెందిన ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్.. సంచార్ సాతీ కార్యక్రమం కింద విశ్లేషించింది. వీటిల్లో మొత్తం 21 లక్షల వరకు సిమ్ కార్డుల్ని యాక్టివేట్ చేసుకునేం దుకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించినట్లు గుర్తించింది. చాలా సిమ్స్‌ను వీటిల్లో సైబర్ నేరాల కోసం వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఒకవేళ ఇదే నిరూపితమైతే గనుక ఆ సిమ్ కార్డు రద్దు చేయడం సహా.. దానిని వినియోగించిన ఫోన్ కూడా పనిచేయకుండా చేస్తామని.. ఏఐ అండ్ డీఐయూ డైరెక్టర్ జనరల్ ముకేశ్ మంగళ్ తెలిపారు. అంటే సిమ్‌తో పాటుగా ఫోన్ కూడా ఇకపై పనిచేయదన్నమాట. భారత్‌లో 1.92 కోట్ల మంది వరకు 9 సిమ్ కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకోగా.. వీరిలో చాలా మంది సర్వీస్ ప్రొవైడర్లకు ఇచ్చిన డేటాలో చాలా తప్పులున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు తెలియకుండానే.. వారి పేరిట తీసుకునే సిమ్ కార్డుల్ని గుర్తించి.. వాటిని రద్దు చేయించేందుకు సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నంబర్లపై దర్యాప్తు సహా ఇతర చర్యలకు ఇప్పటికే సర్వీస్ ప్రొవైడర్లకు డెడ్‌లైన్ విధించింది. వీటిని పూర్తి చేసే క్రమంలోనే పెద్ద సంఖ్యలో సిమ్ కార్డులు డిస్ కనెక్ట్ అవుతాయని భావిస్తోంది ప్రభుత్వం. ఈ మొత్తం ఆపరేషన్‌లో సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచేస్తోంది. దాదాపు 1.8 లక్షల వరకు మొబైల్ హ్యాండ్‌సెట్స్ పనిచేయకుండా చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమిళనాడు డీజీపీ శంకర్ జివాల్ మాట్లాడుతూ.. 90 శాతం వరకు సైబర్ నేరాలకు తప్పుడు సిమ్‌కార్డుల్నే వాడుతున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు తమను ట్రాక్ చేసేందుకు వీల్లేకుండా వీటిని ఉపయోగిస్తున్నారని చెప్పారు.

# జాబిల్లి ఆవలివైపునకు చైనా రాకెట్.. భారత్ సహా పొరుగు దేశాలు ఆందోళన!



పొరుగు దేశం చైనా చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు పొరుగు దేశాలను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ఆ దేశం చేపట్టిన ప్రయోగాల వల్ల తమ భూభాగంపై ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నాయి. ఉపగ్రహాలు, రాకెట్లు నియంత్రణ కోల్పోయి భూ వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు శిథిలాలు పొరుగు దేశాల్లో కూలిపోయిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా, చైనా ఓ భారీ ప్రయోగం చేపట్టింది. ఏకంగా చంద్రుడి చీకటి ప్రాంతానికి రాకెట్‌ను పంపడం గమనార్హం. జాబిల్లి ఆవలి ప్రదేశంలోకి చైనా ఓ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం.. బుధవారం ఉదయం హైనాన్స్ ప్రావిన్సుల నుంచి లాంగ్ మార్చ్ 8 రాకెట్ ద్వారా క్యూకియావ్-2 అనే 1.2 టన్నుల బరువున్న శాటిలైట్‌ను పంపారు. భవిష్యత్తులో చంద్రుడిపై ప్రయోగాలకు సంబంధించిన సమాచారాన్ని భూమిపైకి పంపేందుకు దీనిని డ్రాగన్ వినియోగించనుంది. సాధారణంగా చంద్రుడిపై మనకు కనిపించే భాగం నుంచి భూమిపైకి సమాచారం పంపడం సులువు. కానీ, చీకటిగా ఉండే ఆవలి భాగం నుంచి కమ్యూనికేషన్లను నెలకొల్పడం అసాధ్యం. కానీ, చైనా ప్రమాదకర ప్రయోగం నిర్వహించింది. తాజాగా, ప్రయోగించిన క్యూకియావ్-2 చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ.. వచ్చే మే నెలలో చేపట్టనున్న ఛాంగీ-6 మిషన్ నుంచి సంకేతాలను భూమిపైకి చేరవేయాల్సి ఉంటుంది. చాంగీ ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి అవతలివైపు ఉన్న మట్టి, ఇతర ఖనిజాల నమూనాలను చైనా సేకరించనుంది. 2026లో ప్రయోగించే లక్ష్యాన్ని నిర్దేశించుకున్న చాంగీ-7, 2028లోని చాంగీ-8కు కూడా ఈ ఉపగ్రహం సహకారం అందిస్తుంది. అంతేకాదు, జాబిల్లిపైకి తలపెట్టిన మానవసహిత యాత్రలకు, ఇతర గ్రహాలపై కార్యకలాపాల నిర్వహణకు కమ్యూనికేషన్స్‌ను చైనా దీని నుంచే నిర్వహించనుంది. ఎనిమిదేళ్ల జీవితకాలంతో క్యూకియావ్‌ను రూపొందించింది. తాజా ప్రయోగంలోనే తియాండు-1,2 అనే మినీ ఉపగ్రహాలను కూడా పంపింది. కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సమూహాన్ని ఏర్పాటు సాధ్యాసాధ్యాలను వీటి ద్వారా పరీక్షించనుంది. చంద్రుడి దక్షిణ ధ్రువంలో నిర్మించ తలపెట్టిన ల్యాబొరేటరీకి ఇవి నేవిగేషన్, రిమోట్‌సెన్సింగ్, కమ్యూనికేషన్ సేవలను అందిస్తాయి. 2019లో చంద్రుని ఆవలివైపు అడుగుపెట్టిన మొదటి, ఏకైక దేశంగా చైనా అవతరించింది. దీనికి కొనసాగింపు ఛాంగీ-6 మిషన్. అక్కడ నుంచి నమూనాలను సేకరించి భూమికి తిరిగి పంపడానికి ప్రయత్నం చేస్తోంది. ఈ దశాబ్దం చివరినాటికి చంద్రుడిపై మానవుల్ని పంపే మిషన్లపై అమెరికా, చైనాలు పనిచేస్తున్నాయి. క్యూకియావ్-2 కూడా ఛాంగీ-6లో భాగమే. ఈ ఏడాదిలో 100 మిషన్లను చైనా ప్లాన్ చేసింది. గతేడాదితో పోల్చితే ఇది 40 శాతం అధికం. ప్రభుత్వ యాజమాన్యంలోని స్పేస్ కాంట్రాక్టర్ చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్పోరేషన్ దాదాపు 70 ప్రయోగాలను నిర్వహిస్తుంది. మిగిలినవి చైనా స్పేస్ స్టార్టప్‌లు చేపడతాయి. చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో వాణిజ్య అంతరిక్ష ప్రయాణాన్ని ఒక ప్రధాన అభివృద్ధి చెందుతున్న పరిశ్రమగా గుర్తించినట్టు చైనా ప్రీమియర్ లీ కియాంగ్ అన్నారు. అయితే, ఆ కార్యకలాపాలు పొరుగు దేశాలతో ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తాయి. అలాగే, రాకెట్ శిధిలాలు కూడా ఆ దేశాల్లో కూలిపోయే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం ప్రయోగించిన లాంగ్ మార్చ్ 8 రాకెట్ శిథిలాలు తమ దేశ దక్షిణ భాగం పనయ్ దీవుల్లో కూలిపోయినట్టు గుర్తించామని ఫిలిప్పీన్స్ స్పేస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. అంతేకాదు, రాకెట్ ఎగువ దశలు నియంత్రణ కోల్పోయి వాతావరణంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

# ప్రపంచంలోనే సంతోషకరమైన దేశంగా మళ్లీ అదే.. భారత్ స్థానం ఎక్కడంటే?



గత దశాబ్ద కాలం నుంచి ప్రపంచంలోని సంతోషకరమైన దేశాల జాబితాను రూపొందిస్తుండగా.. వరుసగా ఏడో ఏడాది నార్డిక్ దేశం ఫిన్‌లాండ్ టాప్‌లో నిలిచింది. 2018 నుంచి వరుసగా ఫిన్‌లాండ్ మొదటి స్థానంలో నిలవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. నార్డిక్ దేశంలోని 5.5 మిలియన్ల మంది ప్రజలు తమను తాము నిశ్చలంగా విచారానికి గురయ్యే వారిగా అభివర్ణించుకుంటారు. బహిరంగంగా ఆనందాన్ని ప్రదర్శించడాన్ని అనుమానంతో చూస్తారని అంగీకరించారు. ఈ జాబితాలో టాప్ 10లో ఐరోపా దేశాలే ఉన్నాయి. ప్రపంచంలోనే సంతోషకరమైన దేశాల జాబితాలో మరోసారి ఫిన్‌లాండ్ మొదటి స్థానం దక్కించుకుంది. మొత్తం 143 దేశాల జాబితాలో ఫిన్‌లాండ్ తొలిస్థానంలో నిలవడం వరుసగా ఇది ఏడోసారి కావడం చెప్పుకోదగ్గ అంశం. 2018 నుంచి ఆ దేశం అగ్రస్థానం సాధిస్తూ వస్తోంది. ఇక, ఈ జాబితాలో భారత్ 123వ స్థానంలో నిలిచింది. గతేడాది కూడా భారత్ ఇదే స్థానంలో నిలవడం గమనార్హం. ఇక, తాలిబన్ల అరాచక పాలనలో మగ్గిపోతున్న అఫ్గనిస్థాన్ అట్టడుగున ఉంది. అత్యంత సంతోషంగా ఉన్న మొదటి పదింటిలోనూ నార్డిక్ దేశాలుగా పిలిచే ఉత్తర ఐరోపాలోని ఫిన్‌లాండ్ తర్వాత డెన్మార్క్,ఐస్‌లాండ్, స్వీడన్ నిలిచాయి. గత పదేళ్లుగా ఈ జాబితాను రూపొందిస్తుండగా.. తొలిసారి అమెరికా, జర్మనీలు టాప్ 20లో చోటుదక్కించుకోలేకపోయాయి. అమెరికా 23, జర్మనీ 24వ స్థానంలో నిలిచాయి. అనూహ్యంగా కోస్టారికా, కువైట్‌లో టాప్ 20లో చేరాయి. ఆ రెండు దేశాలు వరుసగా 12, 13 స్థానాల్లో నిలవడం విశేషం. ప్రపంచంలోని అతిపెద్ద దేశాలు సంతోషకరమైన దేశాల జాబితాలోని టాప్‌లో చేరలేదని నివేదిక పేర్కొంది. 'టాప్-10లో నిలిచిన నెదర్లాండ్, ఆస్ట్రేలియాలో మాత్రమే జనాభా 15 మిలియన్లకుపైగా ఉంది.. టాప్-20లో ఉన్న కెనడా, యూకేలో 30 మిలియన్లకుపైగా జనాభా ఉన్నారు' అని వ్యాఖ్యానించింది. అఫ్గనిస్థాన్, లెబనాన్, జోర్డాన్‌లో సంతోషం 2006-2010 మధ్య గణనీయంగా తగ్గుతుంటే.. సెర్బియా, బల్గేరియా, లాత్వియాల్లో పెరుగుదల సూచించింది. మూడు సంవత్సరాల వ్యవధిలో సగటు డేటా ఆధారంగా సున్నా నుంచి 10 వరకు హ్యాపీనెస్ స్కోర్‌ను కేటాయిస్తాయి. జీడీపీ, సామాజిక మద్దతు, వ్యక్తిగత స్వేచ్ఛ,దాతృత్వం, ఆయుర్దాయం, అవినీతి స్థాయిలను జాబితాలో పరిగణనలోకి తీసుకుని ర్యాంకింగ్ ఇస్తారు. ఫిన్లాండ్‌లోని హెల్సింకి యూనివర్సిటీకి చెందిన రిసెర్చర్ జెన్నిఫెర్ డీ పోలో మాట్లాడుతూ... ప్రకృతితో సన్నిహిత సంబంధం, ఆరోగ్యకరమైన పని-జీవిత సమతౌల్యత ఫిన్లాండ్ ప్రజల జీవిత సంతృప్తికి దోహదపడ్డాయని చెప్పారు. 'అదనంగా విజయవంతమైన జీవితం అంటే ఏమిటో మరింత సాధించగల అవగాహన కలిగి ఉండొచ్చు.. ఉదాహరణకు అమెరికాతో పోలిస్తే ఆర్థిక ప్రయోజనం తరుచూ సమానంగా ఉంటుంది' ఆమె చెప్పారు. బలమైన సంక్షేమ సమాజం, ప్రభుత్వ అధికారులపై నమ్మకం, తక్కువ స్థాయి అవినీతి, ఉచిత వైద్యం, విద్య కూడా కీలకమని పేర్కొన్నారు. ఫిన్‌లాండ్ సమాజం విశ్వాసం, స్వేచ్ఛ, ఉన్నత స్థాయి స్వయంప్రతిపత్తితో నిండిపోయింది' అని డి పోలా అన్నారు. ఈ ఏడాది నివేదిక కూడా ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో యువతరం సంతోషంగా ఉన్నారని తెలిపింది. కానీ, ప్రాంతాలవారీగా వ్యత్యాసం ఉందని చెప్పింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో 30 ఏళ్లలోపు యువతలో 2006-10 నుంచి సంతోషం తగ్గిపోగా.. పెద్దవయస్కులు సంతోషంగా ఉన్నారు. దీనికి విరుద్ధంగా మధ్య, తూర్పు ఐరోపాలో అన్ని వయసులవారిలో సంతోషం పెరిగింది. మధ్య ఐరోపాలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఐరోపా తప్ప ప్రతి ప్రాంతంలోనూ సంతోషంలో వ్యత్యాసం పెరుగుతోందని, ఇది ఆందోళన కలిగించే పరిణామమని ఆథర్స్ వ్యాఖ్యానించారు.

# కూలిపోయిన బంగారు గని..



తవ్వకాలు జరుపుతుండగా ఒక్కసారి బంగారు గని కూలిపోయి, కార్మికులు అందులో చిక్కుకున్నాడు. ఊహించని ప్రమాదంతో భయాందోళనకు గురైన కార్మికులు... కేకలు వేశాయి. రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 13 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. వీరి క్షేమ సమాచారం గురించి తెలియరాలేదు. ఆక్సిజన్ అందజేయడానికి ఏర్పాట్లు చేశారు. కమ్యూనికేషన్ నెలకొల్పినట్టు మాత్రం తెలిపారు. బంగారు గనుల్లో తవ్వకాలు జరుపుతుండగా ఊహించని ప్రమాదం సంభవించింది.

ఒక్కసారిగా గనులు కూలిపోవడంతో లోపలి 12 మందికిపైగా కార్మికులు చిక్కుకున్నారు. ఈ దుర్ఘటన రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అముర్ ప్రాంతంలో గల జైస్క్ జిల్లాలోని పయనీర్ మైన్ ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్టు అధికారులు తెలిపారు. ప్రమాదంలో 13 మంది కార్మికులు చిక్కుకుపోయినట్లు వెల్లడించారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని ప్రాంతీయ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. వారంతా దాదాపు 410 అడుగుల లోతున చిక్కుకున్నట్టు పేర్కొంది. గని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని వివరింరింది. కమ్యూనికేషన్‌ను పునరుద్దరించి లోపలి చిక్కుకున్నవారితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పింది. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. లోపలికి ఆక్సిజన్ సరఫరా నిలిచిపోకుండా ఏర్పాట్లు చేసినట్టు రష్యా మీడియా తెలిపింది. కాగా, రష్యాలో అతిపెద్ద బంగారు గనుల తవ్వకాలు నిర్వహించే సంస్థల్లో పయనీర్ మైన్ ఒకటి అని రాయిటర్స్ నివేదించింది. ఇదిలా ఉండగా, గనిలో ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. కానీ, రష్యాలో ఇటువంటి ప్రమాదాలు సర్వసాధారణం. భద్రతాపరమైన చర్యలు తీసుకోకపోవడంతోనే గనులు కూలిపోయిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. నిబంధనలను ఉల్లంఘించడం వల్లే తాజా ఘటన జరిగినట్టు తెలుస్తోంది. కాగా, గతవారం ఆస్ట్రేలియాలోనూ ఓ బంగారు గని కూలిన ప్రమాదంలో ఒకరు చనిపోగా.. మరో 29 మంది గాయపడ్డారు. లోపలి చిక్కుకున్న వారిని తీసుకొచ్చేందుకు భారీ ఆపరేషన్ చేపట్టారు.



# సాగునీటి రంగానికి రూ.11,500 కోట్లు!

హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం సుమారు రూ.11,500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించనున్నట్లు తెలిసింది. కాళేశ్వరంతో సహా మరికొన్ని ప్రాజెక్టులకు తీసుకొన్న రుణానికి అసలు, వడ్డీ తిరిగి చెల్లింపు, ఉద్యోగుల జీతభత్యాలు, నిర్వహణకు కాకుండా పనుల కోసం ఈ మేరకు కేటాయించనున్నట్లు ఆర్థికశాఖ నుంచి సమాచారం అందినట్లు తెలిసింది. గత సంవత్సరం పనులకోసం రూ.12,534 కోట్లు, అసలు, వడ్డీ చెల్లించడానికి, ఉద్యోగుల జీతాలు, నిర్వహణకోసం రూ.11,694 కోట్లు కేటాయించారు. అయితే పనుల కోసం సుమారు రూ.ఏడు వేల కోట్లు చెల్లించగా, రుణాల తిరిగి చెల్లింపునకు మాత్రం భారీ మొత్తం ఇచ్చింది. రూ.35 వేల కోట్లకు పైగా చెల్లించింది. తక్కువ వడ్డీకి తెచ్చి కాళేశ్వరం కార్పొరేషన్, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా తీసుకొన్న రుణాలు తిరిగి చెల్లించడంతో ఖజానాపై భారం తగ్గుతుందని, దీనిని పరిగణనలోకి ప్రభుత్వం భారీ మొత్తం తిరిగి చెల్లించడం వల్ల ఏడాదిలో సుమారు రూ.ఐదు వేల కోట్ల వరకు ఆదా అయినట్లయిందని నీటిపారుదల శాఖ వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనుల బిల్లులు సుమారు రూ.17 వేల కోట్లు ఖర్చు చేయగా, ఇందులో పాత బిల్లులకు రూ.6,900 కోట్లు చెల్లించారు.

## పార్లమెంటులో తెలంగాణ

# తెలంగాణ రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేయండి



దిల్లీ: తెలంగాణకు కేటాయించిన రైల్వే ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయడంతోపాటు కొత్త లైన్లు, రైళ్లు మంజూరుచేయాలని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం లోక్‌సభలో రైల్వే బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో మాట్లాడారు. "మనోహరాబాద్ - కొత్తపల్లి లైన్‌ను వేగంగా పూర్తిచేయాలి. ఆర్మూర్-ఆదిలాబాద్ ప్రాజెక్టుకు ఆమోదం తెలపాలి. రామగుండం-మణుగూరు మధ్య కొత్త లైన్ పూర్తిచేయాలి. కాజీపేట - కరీంనగర్ మధ్య లైన్ నిర్మించాలి. మహబూబ్‌నగర్ - నల్గొండ లైన్‌ను నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టాలి. హైదరాబాద్‌లో పురాతనమైన బొల్లారం రైల్వేస్టేషన్ నుంచి కేరళ, గుజరాత్, యూపీలకు కొత్త రైళ్లు ప్రారంభించాలి" అని కోరారు.రైల్వేశాఖ తెలంగాణకు కేటాయించిన రైల్వే ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు ఏళ్ల తరబడి సాగుతున్నందున దాని అంచనా వ్యయం రెట్టింపై రూ.24 వేల కోట్లకు చేరిందని అన్నారు. ఆయన మంగళవారం లోక్‌సభలో రైల్వే బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో మాట్లాడుతూ.. 'తెలంగాణకు 20 రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేసినప్పటికీ కొంత భాగం మాత్రమే పూర్తయ్యాయి. దక్షిణ తెలంగాణకు అతి ముఖ్యమైన డోర్నకల్-గద్వాల రైల్వేలైన్ డీపీఆర్ ఇప్పటివరకూ పూర్తికాలేదు. బీబీనగర్-గుంటూరు లైన్ డబ్లింగ్ పనులు వేగంగా పూర్తిచేయాలి. వికారాబాద్-కృష్ణా మధ్య కొత్త రైల్వేలైన్, హైదరాబాద్ నుంచి చెన్నై, పుణె, బెంగళూరుల మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. కల్వకుర్తి-మాచర్ల, కాచిగూడ-జగ్గయ్యపేట, పటాన్‌చెరు-ఆదిలాబాద్‌ల మధ్య కొత్త రైల్వేలైన్ల పనుల్లో వేగం పెంచాలి' అని కోరారు.రాష్ట్రంలో వ్యవసాయ భూమి 2.18% తగ్గుదల

తెలంగాణలో వ్యవసాయ భూములు 2014-15 నుంచి 2023-24 మధ్యకాలంలో 2% తగ్గినా.. పంటల సాగు 60%, ఆహార ధాన్యాల దిగుబడి 200% పెరిగింది. దేశంలో వ్యవసాయ భూముల తరుగుదల ప్రభావంపై మంగళవారం లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి భగీరథ్ చౌధరి ఈ మేరకు సమాధానమిచ్చారు.

# ఖర్గేతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



దిల్లీ:ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, రాజ్యసభకు నూతనంగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం దిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన తన మిత్రుడు వేం నరేందర్‌రెడ్డిని సీఎం వారికి పరిచయం చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు, ఎంపీలు సురేశ్ షెట్కార్, మల్లు రవి, బలరాంనాయక్‌లు పాల్గొన్నారు. ఖర్గే.. వేం నరేందర్‌రెడ్డిని అభినందించారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులతో ఖర్గే వర్తమాన రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. సీఎం దిల్లీ పర్యటనలో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ నియామకాల అంశం చర్చనీయాంశంగా ఉన్నట్లు సమాచారం. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్‌ను నియమించకపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పుపడుతున్న నేపథ్యంలో.. తెలంగాణలో అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఇప్పటివరకు డిప్యూటీ స్పీకర్‌ను నియమించకపోవడంపట్ల విమర్శలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి ఆ పదవిని భర్తీచేసే దిశగా కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. 2025 జూన్‌లో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను డిప్యూటీ స్పీకర్ పదవి కోసం పార్టీ ఎంపిక చేసినా మంత్రి పదవిపై మక్కువతో ఆయన ఈ పదవి చేపట్టడానికి ముందుకు రాలేదన్న అభిప్రాయం ఉంది. సీఎం బుధవారం పార్లమెంటులో పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీలను కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం ఇవ్వాల్సి ఉన్నందున ఆ వెంటనే ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారని అధికారవర్గాలు వెల్లడించాయి.

# కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

**గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు**

**ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి**

హైదరాబాద్:గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.

# సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంచర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు

తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌశిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

# విడుదలకు ముందే దురంధర్ కలెక్షన్లు

## ప్రీరిలీజ్ కోసం 130 కోట్లు రాబట్టినట్లు ప్రచారం





బాక్సాఫీస్ వద్ద మరోసారి కలెక్షన్ల వర్షం సృష్టించేందుకు 'ధురంధర్ 2' సిద్ధమవుతోంది. రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డులు కొల్లగొడుతోంది. 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం, కేవలం అడ్వాన్స్ సేల్స్ ద్వారానే వంద కోట్ల క్లబ్‌లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. పెయిడ్ ప్రివ్యూల్లోనే కోట్లు వసూలుచేస్తోంది. ఈ కలెక్షన్లు చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' ప్రభంజనం ఏ స్థాయిలో ఉండనుందో తెలుస్తోంది. భారీ అంచనాల మధ్య ఉగాదికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రివ్యూలు ఉండనున్నాయి. దీంతో దీని టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడైనట్లు తెలుస్తోంది. ప్రివ్యూల ద్వారా రూ.40.54 కోట్లు, మొదటిరోజు అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.29 కోట్లు వచ్చాయని సినీ వర్గాలు వెల్లడించాయి. వీటితో పాటు ఓవర్సీస్‌లో సుమారు రూ.60 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయని సమాచారం. దీంతో మొత్తంగా ఈ సినిమా విడుదలకు రెండు రోజుల ముందే రూ.130 కోట్లు తన ఖాతాలో వేసుకున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా 15,000 థియేటర్లలో ఈ సినిమాను ప్రదర్శించ నున్నారు. ఇప్పటివరకూ 4.7లక్షల టికెట్లు అమ్ముడైనట్లు తెలుస్తోంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఇది విడుదలవుతోంది. దాదాపు 3 గంటల 55 నిమిషాల నిడివి ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నిడివి, సెన్సార్‌పై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా

ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్ ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు.




ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాన్..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు. పవన్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రీశ్రీ పద్యానికి ప్యాంట్ షర్ట్ వేసి స్వాగ్ అనే ఒక ఆయువు పోస్తే అదే పవన్‌కల్యాణ్. అవతల వ్యక్తిని గౌరవించే పద్ధతి, ఒక మాట ఇస్తే దానిపై నిలబడేతత్వం. సినిమాలో సహజంగా కనిపించడం కోసం ఆయన పడే కష్టం అన్ని ఆయన గొప్పతనానికి నిదర్శనం. చిన్న డైలాగ్ కోసం కూడా రిహార్సల్స్ చేస్తారు. టైం తీసుకొని బాగా వచ్చేవరకూ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటారు అని ప్రశంసించారు.

# ప్రభాస్ ..ఫౌజీ దసరాకు పక్కా

### శరవేగంగా సాగుతున్న షూటింగ్

ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

# గాడ్ ఫాదర్ దర్శకుడితో పవన్ మూవీ అంటూ ప్రచారం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే, మరోవైపు సినిమాలను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఆయన కొత్త ప్రాజెక్టుల గురించి ఏదో ఒక వార్త హల్చల్ చేస్తూనే ఉంది. తాజాగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో దర్శకుడు మోహన్ రాజా, పవన్ కళ్యాణ్ కాంబినేషన్‌లో ఒక భారీ సినిమా రాబోతుందంటూ వినిపించిన వార్తలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. పవర్ స్టార్‌తో సినిమా గురించి ఎలాంటి ప్రతిపాదనలు లేవని స్పష్టమైంది. పవన్ నెక్స్ట్ లైనప్‌లో ఉన్న సినిమాల్లో ఓజీ సీక్వెల్ లేదా ప్రీక్వెల్‌తో పాటు హరిహర వీరమల్లు పార్ట్ 2 కూడా ఉంది. అలాగే.. సురేందర్ రెడ్డితో ఓ సినిమా చేయబోతున్నారు. నెక్స్ట్ పవన్ నుంచి ఇమ్మీడియేట్‌గా సెట్స్ పైకి వెళ్లనున్న సినిమా సురేందర్ రెడ్డిదే. ఓజీ, వీరమల్లు సీక్వెల్స్ ఎప్పుడు ఉంటాయనే విషయంలో మాత్రం క్లారిటీ లేదు.

# వ్యక్తిగత జీవితీలపై కెమెరాల కన్ను

## ముంబై నుంచి చెన్నైకి పాకిన జాడ్యం విజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ



విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను అని ఖుష్బూ అన్నారు. ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. 'ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?' అని పేర్కొన్నారు.

# ఆసక్తికరంగా విశ్వనాథ్ అండ్ సన్స్ టీజర్

నువ్వు ఒక్క చిటికేస్తే నీ వయసు అబ్బాయిలు చాలా మంది ఇలా వచ్చి పడిపోతారని సూర్య చెప్పడం.. కావాలంటే ఇంకో నాలుగు చిటికెలేస్తా. నువ్వు పడు చాలు' అంటూ మమిత క్యూట్‌గా బదులివ్వడం విశ్వనాథ్ అండ్ సన్స్' మూవీ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడు ఇదే ట్రెండ్ అవుతోంది. మనం గొప్ప అనుకున్న ప్రతిసారీ మనకన్నా గొప్పోడు ఒకడుంటాడని దేవుడు గుర్తు చేస్తాడు అంటున్నారు కథానాయకుడు సూర్య. ఇప్పుడాయన నుంచి రానున్న తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. మమితా బైజు కథానాయిక. ఈ చిత్రం జులైలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. 'సంజయ్ విశ్వనాథ్ గతంలో ఎన్నో పిస్టల్ కాంపిటేషన్స్‌లో గెలిచారు. కానీ, ఇప్పుడు వేరు. కంటి చూపుకి 20ల్లో ఉన్న ఫిట్‌నెస్ 40 దాటాక ఉండదు' అనే డైలాగ్‌తో సూర్య పాత్రను పరిచయం చేస్తూ టీజర్ సాగిన తీరు ఆద్యంతం అలరించింది. దీంట్లో మ్యాడీగా మమితా బైజు చేసిన సందడి ఆకట్టుకుంది. ఆమె వయసులో తనకంటే 20ఏళ్లు పెద్దవాడైన హీరోపై మనసు పారేసుకోవడం.. ఈ ఇద్దరి మధ్య సాగే విభిన్నమైన ప్రేమకథ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు ఈ ప్రచార చిత్రాన్ని బట్టి అర్థమవుతోంది. ఆఖర్లో '




# వివాదంలో సర్కే చునర్ తేరీ సాంగ్

కన్నడ నటుడు ధ్రువ సర్జా కథానాయకుడిగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'ఐఆ: ది డెవిల్' భారీ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలోని 'సర్కే చునర్ తేరి సర్కే' అనే స్పెషల్ సాంగ్ అశ్లీలంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పాటపై నిషేధం విధించాలని కోరుతూ ముంబైకి చెందిన ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌తో పాటు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేశాడు. ఈ పాటలోని సాహిత్యం మరియు దృశ్యాలు అత్యంత అశ్లీలంగా, అసభ్యకరంగా ఉన్నాయని, ముఖ్యంగా మైనర్లకు హాని కలిగించే విధంగా ఉన్నాయని జిందాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. యూట్యూబ్ మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో విచ్చలవిడిగా ప్రచారంలో ఉన్న ఈ పాట, పబ్లిక్ డెన్సీని దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. ఈ పాటలో ఉపయోగించిన పదజాలం మరియు నృత్య రీతులు రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఇది సమాజంలో అసభ్యతను ప్రోత్సహిస్తుందని జిందాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాటకు సాహిత్యం రాసిన రాకీబ్ ఆలం, దర్శకుడు ప్రేమ్, సంగీత దర్శకుడు అర్జున్ జన్య మరియు గాయని మంగ్లీ వంటి వారిని కూడా ఈ ఫిర్యాదులో ప్రస్తావించాడు. ఇప్పటికే ఈ అంశంపై ఢిల్లీ పోలీస్ సైబర్ సెల్‌లో కూడా విడిగా క్రిమినల్ ఫిర్యాదు నమోదైందని, పిల్లల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఈ పాటను వెంటనే తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.